**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయము**
పరిపాలనా భవనము, రాజేంద్రనగర్, హైదరాబాద్ – 500 030

**వ్యవసాయం / విత్తన సాంకేతిక పరిజ్ఞానంలలో రెండు సంవత్సరాల డిప్లొమా మరియు అగ్రికల్చరల్ ఇంజనీరింగులో మూడు సంవత్సరాల డిప్లొమా ప్రవేశము కొరకు**

# మార్గదర్శక సూత్రాలు
# 2016-2017

**ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయవలసిన చివరి తేది:**
**11.07.2016**

**ఆన్‌లైన్‌లో పూరించిన దరఖాస్తు పత్రమును మరియు సంబంధిత ధృవపత్రముల నకలు కాపీలను డౌన్‌లోడ్ చేసుకొని స్పీడ్ పోస్ట్ ద్వారా రిజిస్ట్రార్‌కు పంపించవలసిన చివరి తేది:**
**18.07.2016**

# ఉపోద్ఘాతం

తెలంగాణ రాష్ట్రంలోనున్న వ్యవసాయ కళాశాలలన్నియు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుబంధమై వ్యవసాయ, తదనుబంధ విషయాలలో డిగ్రీ, పిజీ, పి.హెచ్.డి. డిగ్రీలు అందించుచున్నది. గ్రామ సీమలలో నివసించే యువకులు వారు స్వయం ఉపాధి కల్పించుకోవాలనే ఉద్దేశంతోను, వారు కాలేజీలలో చేరి డిగ్రీలు చదువలేరనే ఉద్దేశంతో వారికి వ్యవసాయ, విత్తన సాంకేతిక మరియు ఇంజనీరింగ్ పరిజ్ఞానముతో శిక్షణ నివ్వడానికిగాను పాలిటెక్నిక్‌లను ఏర్పాటు చేయడమైనది. అదీకాక ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలలో వ్యవసాయ గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలలో పనిచేయడానికి సిబ్బంది అవసరం ఎంతైన ఉన్నది. ఈ అవసరాలన్నింటిని దృష్టిలో ఉంచుకొని 1989-90 విద్యా సంవత్సరము నుండి మహబూబ్‌నగర్‌జిల్లా, పాలెంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానములో వ్యవసాయ డిప్లొమా కోర్సు అందించబడుతున్నది.. 1996-97 విద్యా సంవత్సరము నుండి కరీంనగర్ జిల్లా జగిత్యాలలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో రెండవ వ్యవసాయ డిప్లొమా కోర్సు అందించబడుతున్నది..

ఈ విధంగా ఇప్పటి వరకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో క్రింద పేర్కొనబడిన ప్రాంతాలలో రెండు సంవత్సరముల వ్యవసాయ, విత్తన సాంకేతిక పరిజ్ఞాన డిప్లొమా కోర్సులు మరియు మూడు సంవత్సరముల అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులు ప్రారంభించబడినవి.

**విశ్వవిద్యాలయ పాలిటెక్నిక్‌లు**

| క్ర.సంఖ్య | పాలిటెక్నిక్ | ప్రదేశము | జిల్లా | ప్రారంభించిన సంవత్సరము | సీట్ల సంఖ్య |
|---|---|---|---|---|---|
| **వ్యవసాయ పాలిటెక్నిక్‌లు (తెలుగు మీడియం మాత్రమే)** | | | | | |
| 1. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | పాలెం | మహబూబ్‌నగర్ | 1989-90 | 60 |
| 2. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | జగిత్యాల | కరీంనగర్ | 1996-97 | 60 |
| 3. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | కంపసాగర్ | నల్లగొండ | 2007-08 | 45 |
| 4. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | బసంతపూర్ | మెదక్ | 2010-11 | 25 |
| 5. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ (బాలికలు మాత్రమే) | వరంగల్ | వరంగల్ | 2011-12 | 25 |
| 6. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | మధిర | ఖమ్మం | 2011-12 | 25 |
| 7. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ (బాలికలు మాత్రమే) | సంగుపేట | మెదక్ | 2011-12 | 25 |
| 8. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ (బాలురకు మాత్రమే) | తోర్నాల | మెదక్ | 2014-15 | 30 |
| 9. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ (బాలురకు మాత్రమే) | సిరిసిల్ల | కరీంనగర్ | 2014-15 | 30 |
| 10. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ (బాలురకు మాత్రమే) | జమ్మికుంట | కరీంనగర్ | 2014-15 | 30 |
| 11. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ (బాలురకు మాత్రమే) | మాల్‌తుమ్మెద | నిజామాబాద్ | 2014-15 | 30 |

| క్ర.సంఖ్య | పాలిటెక్నిక్ | ప్రదేశము | జిల్లా | ప్రారంభించిన సంవత్సరము | సీట్ల సంఖ్య |
|---|---|---|---|---|---|
| **విత్తన సాంకేతిక పరిజ్ఞాన పాలిటెక్నిక్ (తెలుగు మీడియం మాత్రమే)** | | | | | |
| 1. | సీడ్ టెక్నాలజి పాలిటెక్నిక్ | రుద్రూరు | నిజామాబాద్ | 2007-08 | 60 |
| **అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ (ఇంగ్లీషు మీడియం మాత్రమే)** | | | | | |
| 1. | ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ | రాజేంద్రనగర్ | హైదరాబాద్ | 2012-13 | 30 |

ఈ విశ్వవిద్యాలయముతో గుర్తింపు పొందిన ప్రైవేట్ వ్యవసాయం / విత్తన సాంకేతిక పరిజ్ఞానం / వ్యవసాయ ఇంజనీరింగ్ పాలిటెక్నిక్‌లు క్రింద పేర్కొనబడిన ప్రాంతాలలో ఉన్నవి.

**ప్రైవేట్ పాలిటెక్నిక్‌లు**

| క్రమ సంఖ్య | పాలిటెక్నిక్ | ప్రదేశము | జిల్లా | ప్రారంభించిన సంవత్సరము | సీట్ల సంఖ్య |
|---|---|---|---|---|---|
| **వ్యవసాయ పాలిటెక్నిక్‌లు (తెలుగు మీడియం మాత్రమే)** | | | | | |
| 1. | డా॥డి.రామానాయుడు విజ్ఞానజ్యోతి అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | తునికి | మెదక్ | 2009-10 | 60 |
| 2. | సాగర్ అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | చేవెళ్ళ | రంగారెడ్డి | 2011-12 | 60 |
| 3. | శివకేశవ అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | నారాయణ్‌ఖేడ్ | మెదక్ | 2011-12 | 60 |
| 4. | రత్నపురి అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | తుర్కల ఖానాపూర్ | మెదక్ | 2012-13 | 60 |
| 5. | మధర్‌థెరీసా అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | సత్తుపల్లి | ఖమ్మం | 2012-13 | 60 |
| 6. | బడేకోటయ్య మెమోరియల్ అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | చిలుకూరు | నల్లగొండ | 2013-14 | 60 |
| 7. | శ్రీ మాధవన్ జీ అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | అశ్వరావుపేట | ఖమ్మం | 2013-14 | 60 |
| **విత్తన సాంకేతిక పరిజ్ఞాన పాలిటెక్నిక్ (తెలుగు మీడియం మాత్రమే)** | | | | | |
| 1. | డా॥.డి. రామానాయుడు సీడ్ టెక్నాలజి పాలిటెక్నిక్ | తునికి | మెదక్ | 2012-13 | 60 |

| క్రమ సంఖ్య | పాలిటెక్నిక్ | ప్రదేశము | జిల్లా | ప్రారంభించిన సంవత్సరము | సీట్ల సంఖ్య |
|---|---|---|---|---|---|
| అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ పాలిటెక్నిక్‌లు (ఇంగ్లీషు మీడియం మాత్రమే) | | | | | |
| 1. | డా॥.డి. రామానాయుడు పాలిటెక్నిక్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ | తునికి | మెదక్ | 2013-14 | 30 |
| 2. | రత్నపురి పాలిటెక్నిక్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ | తుర్కల ఖానాపూర్ | మెదక్ | 2013-14 | 30 |
| 3. | మధర్‌థెరీసా పాలిటెక్నిక్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ | సత్తుపల్లి | ఖమ్మం | 2013-14 | 30 |

**1. మొత్తం సీట్లు**

| కోర్సు | ప్రభుత్వ సీట్లు | ప్రైవేటు సీట్లు |
|---|---|---|
| వ్యవసాయం | 385 | 420 |
| విత్తన సాంకేతిక పరిజ్ఞానం | 60 | 60 |
| అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ | 30 | 90 |

**గమనిక:** రాష్ట్రం నందు ఏ ప్రాంతములోనైన ఈ విద్యా సంవత్సరం నుండి ప్రైవేట్ / యూనివర్సిటీ పాలిటెక్నిక్‌లు గాని ప్రారంభించినచో, ఈ ప్రకటన ప్రకారమే అభ్యర్థులను ఎంపిక చేసుకొనబడును. ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాలిటెక్నిక్‌లలో సీట్లు తగ్గవచ్చును లేదా పెరగవచ్చును.

## 2. అర్హత

ఎ. **తెలంగాణ రాష్ట్రంలోని అభ్యర్థులు వారి పది సంవత్సరముల చదువు కాలంలో కనీసం ఏదైనా నాలుగు సంవత్సరములు గ్రామీణ ప్రాంతాలలోని (నాన్ మునిసిపల్ పరిధి) పాఠశాలలో చదివిన వారు మాత్రమే దరఖాస్తు చేయాలి.** దీనికిగాను దరఖాస్తు ఫారానికి జతపరచబడిన ఫారం-1 ప్రకారం వారు చదివిన పాఠశాల ప్రధానోపాధ్యాయుల వారితో పూరించి ధృవపరచాలి.

బి. పదవతరగతి, దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులైన వారు మాత్రమే అర్హులు. పదవతరగతి కంపార్ట్‌మెంట్‌లో ఉత్తీర్ణులైన మరియు ఇంటర్మీడియేట్ తప్పిన (ఫెయిలైన) అభ్యర్థులు కూడా ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఇంటర్మీడియేట్ పాసైనవారు దానికంటే పై చదువులు చదివిన వారు అర్హులు కారు.

సి. అభ్యర్థులు పదవతరగతి లేదా తత్సమాన పరీక్ష యందు కనీసం 5.0 గ్రేడు పాయింట్ ఏవరేజ్ (హిందీ తో కలిపి) గ్రేడు పాయింట్, యస్.సి.(SC), యస్.టి. (ST), పి.హెచ్ (PH) అభ్యర్థులకు 4.0 గ్రేడు పాయింట్ (హిందితో కలిపి) పొంది ఉండవలయును.

## 3. ఎంపిక విధానము

(ఎ). గ్రేడు పాయింట్ ఏవరేజ్ ప్రకారం విద్యార్థి యొక్క ఎంపిక నిర్ణయించబడును.

(బి). ఇద్దరు లేక అంతకంటే ఎక్కువ మంది అభ్యర్థులకు సమానమైన గ్రేడు పాయింట్ ఏవరేజ్ వస్తే వారికి సబ్జక్టులలో వచ్చిన గ్రేడు పాయింట్ ప్రకారం ఈ క్రింది విధముగా అభ్యర్థుల ఎంపిక జరుపబడును.

(i) సమాన గ్రేడు పాయింట్ ఏవరేజి వచ్చినపుడు మొదట సైన్సులోను, తరువాత గణితం, ఇంగ్లీషు, తెలుగు, సోషల్ మరియు హిందీలో ఉండే గ్రేడు పాయింట్లను బట్టి నిర్ణయించబడును.

(ii) అప్పటికీ సమాన గ్రేడు పాయింట్ ఉన్నచో అభ్యర్థి యొక్క పుట్టిన తేదీని ప్రాతిపదికగా పరిగణించబడును.

## 4. వయస్సు

డిప్లొమా కోర్సులో చేరబోవు అభ్యర్థికి 31.12.2016 నాటికి 15–22 సంవత్సరముల మధ్య వయస్సు ఉండాలి. (31.12.1994 తరువాత మరియు 31.12.2001 లోపు జన్మించినవారై యుండాలి).

## 5. రిజర్వేషన్లు

ఎ) వెనుకబడిన తరగతుల వారికి 29 శాతం సీట్లను ఈ క్రింది విధంగా కేటాయించడమైనది.

| | | |
|---|---|---|
| వర్గము – ఎ | – | 7 శాతము |
| వర్గము – బి | – | 10 శాతము |
| వర్గము – సి | – | 1 శాతము |
| వర్గము – డి | – | 7 శాతము |
| వర్గము – ఇ | – | 4 శాతము |

బి) షెడ్యూలు కులాల (SC) అభ్యర్థులకు 15 శాతం సీట్లు కేటాయించబడినవి.

సి) షెడ్యూలు తెగల (ST) వారికి 6 శాతం సీట్లు కేటాయించడమైనది.

డి) స్త్రీలకు 33 1/3 శాతం సీట్లు కేటాయించడమైనది.

ఇ) స్వాభావికమైన అంగవైకల్యము (Physically Chanllenged) కల వారికి OC, BC, SC, ST లకు విడివిడిగా కేటాయించబడిన సీట్లు (3 శాతం).

ఎఫ్) ఎక్స్ సర్వీస్‌మెన్, డిఫెన్స్ వ్యక్తులతో పాటు బోర్డర్ సెక్యూరిటీ ఫోర్సు, కేంద్ర రిజర్వు పోలీస్ దళం మొదలగు వారి పిల్లలకు, వారి తల్లి దండ్రులు తెలంగాణలో 5 సంవత్సరములు నివాసమున్న వారికి కేటాయించబడిన సీట్లు (2 శాతం).

జి) నేషనల్ కేడెట్ కార్ప్స్ (ఎన్.సి.సి.) (1 శాతం).

హెచ్) క్రీడలు (0.5 శాతం).

## 6. ప్రాంత ప్రాతిపదికన ప్రాంతాల వారిగా రిజర్వు చేయబడిన సీట్లు

ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో మరియు ప్రైవేటు పాలిటెక్నిక్ ఇన్‌స్టిట్యూట్లలో 85 శాతం సీట్లు ఆ ప్రాంతం వారికి కేటాయించబడును. మిగతా 15 శాతం సీట్లు ప్రాంతముతో సంబంధము లేకుండా కేవలం అర్హత ప్రాతిపదికన కేటాయించబడును.

## 7. ఫీజులు

(ఎ) ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో ప్రవేశార్హత పొందిన వారు రూ. 8,645/– (approximately) per annum చెల్లించవలెను,

(బి) ప్రైవేటు పాలిటెక్నిక్‌లలో ప్రవేశార్హత పొందిన వారు రూ. 29,000/– ఫీజులు మరియు హాస్టలు ప్రవేశము కొరకు రూ. 5,500/– ధరావత్తు చెల్లించవలయును.

## 8. కోర్సు కాలపరిమితి

ఎ) వ్యవసాయ మరియు విత్తన సాంకేతిక పరిజ్ఞాన కోర్సులు రెండు సంవత్సరములుండును. ప్రతి సంవత్సరములో రెండు సెమిష్టర్లు ఉండును. మూడు సంవత్సరముల కాలపరిమితిలో కోర్సు పూర్తి చేయవలెను.

బి) అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కోర్సు మూడు సంవత్సరములుండును. ప్రతి సంవత్సరములో రెండు సెమిస్టర్లు ఉండును. నాలుగు సంవత్సరముల కాలపరిమితిలో కోర్సు పూర్తి చేయవలెను.

## 9. పాఠ్యాంశములు మరియు భాష

(i) చదవవలసిన కోర్సులు, సిలబసు, నిబంధనలు, అకడమిక్ కౌన్సిలు నిర్ణయించిన విధంగా వుండును.

(ii) వ్యవసాయ మరియు విత్తన సాంకేతిక పరిజ్ఞాన కోర్సులు తెలుగు మీడియంలో మరియు అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కోర్సు ఇంగ్లీషు మీడియంలో బోధించబడును.

## 10. హాస్టలు వసతి

ఈ కోర్సులో ప్రవేశము పొందిన వారికి హస్టల్‌లో వసతి ఉన్నంత మేరకు మాత్రమే రూములు ఇవ్వబడును. బయిట ఉండదలచినట్లయితే ప్రిన్సిపాల్ లేదా వైస్ ప్రిన్సిపాల్‌గారి నుండి ముందుగా అనుమతి పొందాలి.

## 11. స్కాన్ చేసి అప్‌లోడ్ చేయవలసిన ధృవ పత్రములు

ప్రవేశం కొరకు దరఖాస్తు చేయువారు తమ దరఖాస్తుకు ఈ దిగువ తెలుపబడిన ధృవ పత్రముల నకలు ప్రతులను అప్‌లోడ్ చేయవలయును.

i) పదవతరగతి పాస్ సర్టిఫికెట్ కాని దానితో సమానమైన పరీక్షలో ఉత్తీర్ణత ధృవపత్రము.

ii) వెనకబడిన తరగతులు, ఎస్.సి., ఎస్.టి.లకు చెందిన వారైతే, అందుకు సంబంధించిన కుల ధృవీకరణ పత్రం స్కాన్ చేసి అప్‌లోడ్ చేయవలయును. ఈ కోటాల క్రింద ధరఖాస్తు చేసినవారు, తత్సంబంధిత ప్రభుత్వ డైరక్టరేట్ వారు ధృవీకరించిన పిదప ప్రవేశ పత్రం జారీ చేయబడును.

iii) దరఖాస్తు ఫారంలో అవసరమైన బోనఫైడ్ / స్టడీ సర్టిఫికేట్స్ అప్‌లోడ్ చేయవలయును.

**గమనిక** : గుర్తింపు పొందిన విద్యా సంస్థలో వేరు వేరుగా అధ్యయనం చేసిన విద్యార్థులు ఆయా సంబంధిత విద్యా సంస్థల అధిపతుల నుండి జారీ చేయబడిన ధృవీకరణ పత్రాన్నే అప్‌లోడ్ చేయవలయును.

iv) పాఠశాల గ్రామీణ ప్రాంతానికి **(School is in Non-municipal area)** చెందినదని ప్రధానోపాధ్యాయునితో ధృవీకరణ పత్రము (ఫారం –1)

v) స్వాభావికమైన ప్రతిబంధకముకలవారైతే (PH) ఆ ధృవీకరణ పత్రం

vi) ఎక్స్ సర్వీస్‌మెన్/ సర్వీస్‌మెన్ అయినట్టయితే ఆ ధృవీకరణ పత్రం

vii) ఎన్.సి.సి.లో పాల్గొంటే ఆ ధృవీకరణ పత్రం

viii) క్రీడలలో పాల్గొంటే ఆ ధృవీకరణ పత్రం (రాష్ట్ర / జాతీయ / అంతర్జాతీయ స్థాయి మాత్రమే)

**12. అడ్మిషన్ జరిగే సమయంలో ఒరిజినల్ ధృవీకరణ పత్రాలను దాఖలు చేయాలి.**

అడ్మిషన్‌కై ఎంపిక చేయబడిన అభ్యర్థులు అడ్మిషన్ సమయంలో ఈ క్రింది ధృవీకరణ పత్రాలను దాఖలు చేయాలి.

i) చదివిన స్కూలు నుండి ధృవీకరణ పత్రము(Study / Bonafide Certificate) మరియు గ్రామీణ ప్రాంతంలో చదివిన ధృవీకరణ పత్రము (Non-municipal area certificate)

ii) పదవ తరగతి చదివిన స్కూలు నుండి బదిలీ పత్రము (Transfer Certificate)

iii) బోర్డ్ ఆఫ్ సెంకడరీ ఎడ్యుకేషన్ (S.S.C ) వారు జారీ చేసిన ఉత్తీర్ణత పత్రము (SSC pass certificate)

iv) అభ్యర్థులు బి.సి., ఎస్.సి. లేక ఎస్.టి తరగతులకు చెందిన వారైతే కుల ధృవీకరణ పత్రము (Caste certificate)

v) స్వాభావికమైన ప్రతిబంధకము (PH) కలవారైతే ఆ ధృవీకరణ పత్రము (Physically Challenged Certificate)

vi) ఎన్.సి.సి.లో పాల్గొంటే ఆ ధృవీకరణ పత్రము (NCC Certificate)

vii) క్రీడలలో పాల్గొంటే ఆ ధృవీకరణ పత్రం (రాష్ట్ర / జాతీయ / అంతర్జాతీయ స్థాయి మాత్రమే) (Sports certificate of state / national levels only)

(viii) ఎక్స్ సర్వీస్‌మెన్/ సర్వీస్‌మెన్ అయినట్టయితే ఆ ధృవీకరణ పత్రము (Ex-servicemen Certificate)

ix) ఆదాయ ధృవీకరణ పత్రము (Income certificate)

**13.** ధరఖాస్తుదారుడు ఓ.సి. / బి.సి. సామాజిక వర్గమునకు చెందినవారైతే రూ॥650/- మరియు ఎస్.సి. / ఎస్.టి. / పి.హెచ్. వర్గమునకు చెందినవారైతే రూ॥ 350/- డెబిట్ కార్డు / క్రెడిట్ కార్డ్ / నెట్ బ్యాంకింగ్ మొదలగు వాటిలో ఏదయిన ఒక దానిని అనుసరించి ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించవలెను.

Application fee for applicants belonging to OC and BC social status is Rs.650/- (including processing fee) and for applicants belonging to SC / ST / PH the fee is Rs.350/- (including processing fees). The applicants have to select debits card / credit card / net banking option to pay the application fee and to follow online instructions to complete the payment of fee.

**14.** అవసరమైన ధృవీకరణ పత్రాలను జతపరచని ఎడల దరఖాస్తు ఫారాలు నిరాకరించబడును.

**15.** అన్ని అడ్మిషన్లు తాత్కాలికంగా పరిగణించి, తదుపరి పరిశీలన చేస్తారు. ఏ సమయంలోనైనా అభ్యర్థుల తల్లిదండ్రులు/ భర్త / సంరక్షకుడు ఇచ్చిన సమాచారం సరి కాదని గానీ లేక తప్పుడు సమాచారం అని లేదా, నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్నదని తేలిన ఎడల అట్టి విద్యార్థుల అడ్మిషన్లు రద్దుచేయబడును.

**16.** ర్యాగింగ్ (తోటి విద్యార్థులను అవమానించడం, బాధించడం వగైరా) నేరము మరియు నిషేధము. దీనికి పాల్పడిన వారు శిక్షార్హులగుదురు. శిక్షణ సంస్థ నుండి విద్యార్థిని నిషేదించడము గాని, తాత్కాలికముగా సంస్థ నుండి గాని, తరగతుల నుండి గాని, నిషేధించడముగాని లేక పబ్లిక్ అపాలజీతో కూడిన జరిమానా గాని ఉండును. స్కాలర్‌షిప్పు, ఇతర వసతులు జారీచేయుకుండుట, ఏదైనా సంఘటనలో పాల్గొననివ్వకపోవడం, పరీక్షా ఫలితములు ఆపుచేయడం, హాస్టలు నుండి గానీ, మెస్ నుండి గానీ తాత్కాలికంగా గాని, శాశ్వతముగా గానీ నిషేధము వంటివి కూడ ఉండును.

**17.** ప్రకటన (నోటీస్) ఇవ్వకుండ నిబంధనలను మార్చడం కానీ, రద్దు చేయటం కాని చేసే అధికారము విశ్వవిద్యాలయానికి రిజర్వు చేయబడినది.

**18.** హెల్ప్ డెస్క్ నెం: **7093003957,** వివరాలకు ఈ సెల్ నెంబర్‌ను సంప్రదించగలరు **(సమయం: 10.30 a.m. to 1.00 pm మరియు 2.00 pm to 4.00 pm వరకు).**

**19.** డిప్లోమా పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగవకాశాలు కల్పించటంలో ఈ విశ్వవిద్యాలయం ఎలాంటి హామీ / అభయం ఇవ్వదు.

**వి. ప్రవీణ్ రావు**
**రిజిస్ట్రార్**